ఈనాడు శుక్రవారం జులై 25, 2025

# జేఎన్‌టీయూ కళాశాలల్లో ఒకే విద్యా క్యాలెండర్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హెచ్ క్యాంపస్, దీనికి అనుబంధంగా నడుస్తున్న 7 కళాశాలల్లో 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఒకే విద్యా క్యాలెండర్‌ను అమలు చేయనున్నారు. ఈ మేరకు రెగ్యులేషన్-25కు సంబంధించి తీసుకున్న కొన్ని నిర్ణయాలను గురువారం ప్రకటించారు. ఇప్పటివరకు వేర్వేరుగా ఉన్న సిలబస్, పరీక్ష విధానం, విద్యా క్యాలెండర్‌ను ఒకటిగా మార్చే దిశగా గురువారం వర్సిటీ గోల్డెన్ జూబ్లీహాల్‌లో వీసీ ప్రొ. టి.కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశంలో చర్చించారు. రెక్టార్ డా. కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు,' అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డా. వి.కామాక్షిప్రసాద్, ప్రిన్సిపల్ డా. జి.వి.నరసింహారెడ్డిలు పలు అంశాలను ప్రస్తావించారు. గురువారం ప్రకటించిన వివరాలిలా ఉన్నాయి.

◆ జేఎన్‌టీయూ హెచ్ క్యాంపస్, మరో ఏడు (మంథని, మహబూబాబాద్, పాలేరు, సుల్తాన్‌పూర్, సిరిసిల్ల, జగిత్యాల, వనపర్తి) కళాశాలల్లో 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఒకటే సిలబస్, ఒకే పరీక్ష విధానం, ఒకే విద్యా క్యాలెండర్ అమల్లోకి వస్తుంది. ప్రాంగణ నియామకాలన్నీ జేఎన్‌టీయూ హెచ్ క్యాంపస్‌లోనే నిర్వహిస్తారు.

◆ విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు 'కెపాసిటీ బిల్డింగ్ ఫర్ గ్లోబల్ ఎంప్లాయ్‌మెంట్' పేరుతో నాన్ క్రెడిట్ కోర్సు ప్రవేశపెడుతున్నారు.

# ఓయూ, మహిళా వర్సిటీల మధ్య సిబ్బంది విభజనకు కమిటీ

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం మధ్య బోధన, బోధనేతర సిబ్బందిని.. ఇతర ఆస్తులను విభజించేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీకి సభ్య కార్యదర్శిగా రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వ్యవహరిస్తారు. సభ్యులుగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ఎం.కుమార్, మహిళా వర్సిటీ వీసీ సూర్య ధనుంజయ్, ప్రత్యేక ఆహ్వానితుడిగా ఓయూ మాజీ వీసీ ఆచార్య తిరుపతిరావును నియమించారు. ఓయూలో భాగంగా ఉన్న కోఠి మహిళా కళాశాలను విశ్వవిద్యాలయంగా ప్రభుత్వం ఉన్నతీకరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఉద్యోగులు, ఆస్తుల విభజనపై తొలి సమావేశం ఓయూలో శుక్రవారం జరగనుంది. వివిధ అంశాలపై చర్చించి కమిటీ నివేదిక అందించిన అనంతరం ప్రభుత్వం ఉద్యోగుల విభజనకు ఉత్తర్వులు జారీ చేయనుంది.

# 7,650 బీటెక్ కొత్త సీట్లకు పచ్చజెండా

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కళాశాలల్లో 7,650 బీటెక్ అదనపు సీట్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేయడంతో ఇంజినీరింగ్ ప్రవేశాల కన్వీనర్ వాటిని శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే రెండో విడత కౌన్సెలింగ్ జాబితాలో చేర్చారు. తొలి విడత కౌన్సెలింగ్ నాటికి కన్వీనర్, బీ కేటగిరీ కలిపి మొత్తం సుమారు 1.14 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో కన్వీనర్ కోటా కింద 83,000 సీట్లున్నాయి. తాజాగా మరో 7,650 సీట్లకు సర్కారు అనుమతి ఇచ్చింది. అందులో 70 శాతం సీట్లు కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. అంటే 5,355 సీట్లు కన్వీనర్ కోటా పరిధిలోకి వస్తాయి. వాటికి ఈడబ్ల్యూఎస్ కోటా 10 శాతం కలిపితే మరో 530 వరకు అదనంగా రానున్నాయి. వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి, ఎంవీఎస్ఆర్, సీవీఆర్, మాతృశ్రీ తదితర పలు ప్రముఖ కళాశాలల్లో అదనపు సీట్లు మంజూరయ్యాయి.

# గిరిజన వర్సిటీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు, న్యూస్‌టుడే: ములుగు జిల్లాలోని సమ్మక్క-సారక్క కేంద్ర గిరిజన యూనివర్సిటీలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వర్సిటీ వీసీ వైఎల్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, బీఏ(ఆనర్స్) ఇంగ్లీష్, బీఏ(ఆనర్స్) ఎకనామిక్స్ కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయన్నారు. ఆగస్టు 4న మెరిట్ జాబితాను విడుదల, 6న కౌన్సెలింగ్, 11న ధ్రువపత్రాల పరిశీలన, 13 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. దరఖాస్తులు www.ssctu.ac.in వెబ్‌సైట్‌లోనే చేసుకోవాలని, వివరాలకు email: admission@ssctu.ac.in లో సంప్రదించాలని కోరారు.

# నేటి నుంచి దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాల రిజిస్ట్రేషన్

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కింద ప్రవేశాలకు ఈనెల 25 నుంచి 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం షెడ్యూల్‌ను ప్రకటించారు. 'రూ. 400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. ఆగస్టు 3న సీట్లు కేటాయిస్తారు. ఆగస్టు 11, 12 తేదీల్లో ప్రైవేట్ కళాశాలలు స్పాట్ ప్రవేశాలు జరుపుకోవచ్చు. ఇందులో స్థానికేతర విద్యార్థులు కూడా సీట్లు పొందవచ్చు' అని ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

శుక్రవారం । 25 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# నేటి నుంచి రెండో విడత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలవుతుంది. మొదటి విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనని విద్యార్థులు ఇదే రోజు నుంచి నమోదు చేసుకోవచ్చు. ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 26న చేపడతారు. 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు ఉంటుంది. తొలి విడతలో 83054 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 77561 సీట్లు కేటాయించారు. ఇందులో 59980 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. తొలి విడతలో మిగిలిపోయిన సీట్లు, సీటు వచ్చినా రిపోర్ట్ చేయని కారణంగా మిగిలిపోయినవి మొత్తం 23074 సీట్లు కేటాయించాల్సి ఉంది. రెండో విడత కౌన్సెలింగ్‌లో ఈ సీట్ల భర్తీ చేపడతారు.

# నేటినుంచి దోస్త్ ప్రత్యేక రౌండ్

- స్థానికేతరులకు కూడా స్పాట్ ప్రవేశాలు
- ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) ప్రత్యేక రౌండ్ కౌన్సెలింగ్ ప్రక్రియను శుక్రవారం నుంచి మొదలు పెడతారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని దోస్త్ కమిటీ గురువారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ రూ.400 రుసుముతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 25 నుంచి 31 వరకూ వెబ్ ఆప్షన్లు ఇచ్చేందుకు అవకాశం ఇచ్చారు. ఈ నెల 31న ధ్రువపత్రాల పరిశీలన చేపడతారు. వచ్చే నెల 3వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. వచ్చే నెల 6వ తేదీలోగా సీట్లు వచ్చిన విద్యార్థులు రిపోర్టింగ్ చేయాలి. ఇంకా సీట్లు మిగిలిపోతే వచ్చే నెల 11, 12 తేదీల్లో కాలేజీల్లో స్పాట్ ప్రవేశాలను నిర్వహిస్తారు. స్పాట్‌లో సీటు పొందిన విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందే అర్హత ఉండదు. స్పాట్ ప్రవేశాల్లో నాన్ లోకల్ విద్యార్థులు కూడా సీట్లు పొందే అవకాశం కల్పించారు. ఈసారి కౌన్సెలింగ్‌లో ఎర్త్ యూనివర్సిటీ కోర్సులను కూడా అందుబాటులోకి తెచ్చారు.

ఆంధ్రప్రభ శుక్రవారం 25-7-2025

# నేటి నుంచి డిగ్రీ స్పెషల్ కౌన్సెలింగ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: విద్యార్థుల్లో డిగ్రీ కోర్సులపై ఆసక్తి తగ్గుతోందా...? అంటే ఇటీవల నిర్వహించిన ప్రవేశాల కౌన్సెలింగ్ పరిణామాలు అవుననే నిరూపిస్తున్నాయి. డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఇప్పటికే మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తయింది. అయితే ఇప్పటి వరకు 64 డిగ్రీ కళాశాలల్లో జీరో ప్రవేశాలు నమోదవడం గమనార్హం. డిగ్రీ కోర్సుల్లో ఇంకా చాలా వరకు సీట్లు మిగిలి ఉన్నాయి. భారీ సంఖ్యలో డిగ్రీ సీట్లు మిగిలిపోవడంతో తాజాగా ఉన్నత విద్యా మండలి స్పెషల్ ఫేజ్ కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కాలేజీల్లో మొత్తం 4.36 లక్షల సీట్లు ఉండగా అందులో దాదాపు 2.94 లక్షల సీట్లు మిగిలి ఉన్నాయి. ఇది ఇలాగే కొనసాగితే ఈ ఏడాది భారీగా డిగ్రీ సీట్లు మిగిలిపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉన్నత విద్యామండలి స్పాట్ అడ్మిషన్స్‌కు మరోమారు అవకాశం కల్పించింది. మిగిలి ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లకు జులై 25 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లుకు అవకాశం కల్పించారు. ఆగస్టు 3న సీట్ల కేటాయింపు జరగనుంది.

ప్రత్యేక విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 3 నుంచి ఆన్‌లైన్ రిపోర్టిం గ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 6తోనే ఈ సమయం కూడా ముగుస్తుంది. ఆగస్టు 11 నుంచి 12 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నారు. దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ లో పాల్గొనేందుకు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్లలో భాగంగా సీట్లు పొందే వారికి స్కాలర్ షిప్స్ అవకాశం ఉండదని అధికారులు ప్రకటించారు.

నవతెలంగాణ శుక్రవారం 25 జులై 2025

# నేటి నుంచి దోస్త్ ప్రత్యేక కౌన్సెలింగ్

## రిజిస్ట్రేషన్‌కు 31 వరకు గడువు

- ఆగస్టు 3న సీట్ల కేటాయింపు
- 11,12 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమి షనర్ శ్రీదేవసేన గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. దోస్త్ ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.400 చెల్లించాలని కోరారు. శుక్రవారం నుంచి ఈనెల 31 వరకు విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 31న విశ్వవిద్యా లయాల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. వచ్చేనెల మూడో తేదీన దోస్త్ ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. అదేనెల మూడు నుంచి ఆరు వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. వచ్చేనెల నాలుగు నుంచి ఆరు వరకు కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. అదేనెల 11, 12 తేదీల్లో ప్రయివేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లను నిర్వహించాలని తెలిపారు. స్థానికులు, స్థానికేతరులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్లలో సీట్లు పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు కాదని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

# నేటి నుంచి ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్

- రేపు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించడానికి అవకాశముందనీ, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 26న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 26,27 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు చేసేందుకు అవకాశముందని వివరించారు. ఈనెల 30న ఎప్‌సెట్ రెండోవిడత ప్రవేశాలకు సంబంధించిన సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలో 172 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 83,054 సీట్లున్నాయి. ఎప్‌సెట్ మొదటి విడతలో 77,561 మందికి సీట్లు కేటాయించారు. అందులో 59,980 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. ఎప్‌సెట్ రెండో విడతలో 23,074 సీట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉన్నాయి.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 25, జూలై 2025

# వృత్తి విద్య కాలేజీలకు ఇక గ్రేడింగ్!

## త్వరలో కమిటీ నియామకం

## ట్యూషన్ ఫీజులు నిర్ణయించనున్న కమిటీ

## రాష్ట్రంలో 850కి పైగా వృత్తి విద్యకళాశాలలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న వృత్తి విద్య కాలేజీలకు ఇకపై గ్రేడింగ్‌ను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి త్వరలోనే రాష్ట్ర సర్కార్ కమిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ప్రభుత్వం నియమించే కమిటీ చేసే ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, బిఈడి, ఎంఈడి, ఎంటెక్,ఎం ఫార్మసీ, బి ఆర్క్, ఎం ఆర్క్ కోర్సులను అందించే కాలేజీలకు గ్రేడింగ్‌ను ఇవ్వనున్నారు. కమిటీ ఇచ్చిన గ్రేడింగ్ మేరకు ఆయా కాలేజీలకు ట్యూషన్ ఫీజును నిర్ణయించాలనే యోచనలోనూ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని వృత్తి విద్య కాలేజీలకు 5 గ్రేడ్‌లను ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఏప్లస్, ఏ, బి, సి, డి గ్రేడ్‌లను ఇవ్వనున్నారు. కాలేజీలు పొందిన గ్రేడ్‌లకు అనుగుణంగా ట్యూషన్ ఫీజులను నిర్ణయించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ట్యూషన్ ఫీజు చెల్లింపులకు సంబంధించి ఆయా రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి.. రాష్ట్రంలో వాటిని ఎలాఅమలు చేయాలో చూసి తద్వారా ట్యూషన్ ఫీజును నిర్ణయించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. కాలేజీలకుగ్రేడింగ్‌ను ఇవ్వడానికి నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) గ్రేడ్, నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్(ఎన్ఐఆర్ఎఫ్), కాలేజీలో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యార్థులు సాధిస్తున్న ప్లేస్‌మెంట్‌తోపాటు కాలేజీలోని బోధన సిబ్బంది వారికిస్తున్న వేతనాలు సహా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని కాలేజీలకు గ్రేడింగ్‌ను ఇవ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో 10 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. కమిటీకి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ నాయకత్వం వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కమిటీలో సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, జేఎన్‌టియు, ఓయూ నుంచి ఇద్దరు అధికారులు ఉండే అవకావం ఉంది.

# నేటి నుంచి దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

## 31 వరకు దరఖాస్తులకు, వెబ్ఆప్షన్లకు అవకాశం

## ఆగస్టు 3న సీట్ల కేటాయింపు.. 6 వరకు కాలేజీల్లో చేరాలి

## ఆగస్టు 11, 12 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా నేటి(శుక్రవారం) నుంచి స్పెషల్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. 25 నుంచి 31 వరకు స్పెషల్ ఫేజ్‌లో కొత్తగా రూ. 400 రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు రాని వారు.. కొత్తవారితోపాటు ఈ నెల 31 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే కాలేజీల్లో చేరిన వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అనుమతించ లేదు. స్పెషల్ ఫేజ్‌లో భాగంగా 25 నుంచి 31 వరకు రిజిస్ట్రేషన్‌కి, వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 31న స్పెషల్ కేటగిరీ వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఆగస్టు 3న స్పెషల్ ఫేజ్ వారికి సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 3 నుంచి 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించగా.. ఆగస్టు 4 నుంచి 6 వరకు కాలేజీల్లో చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 11, 12 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించారు. స్పాట్ అడ్మిషన్లు పొందడానికి నోకల్, నాన్ లోకల్ విద్యార్థులు అర్హులని.. అయితే స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన వారు స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులు కాదని వెల్లడించారు. 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియను మూడు విడతల్లో సీట్ల కేటాయింపుతో ముగించినప్పటికీ.. విద్యార్థులు కోరిన నేపథ్యంలో స్పెషల్ ఫేజ్‌కి అవకాశం కల్పించారు. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు.

ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి జులై 5 వరకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలో మొత్తం 957 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1,43,037 మంది చేరారు. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. ఉస్మానియా యూనివర్సిటీలో 1,95,397 సీట్లు ఉండగా.. 67,157 మంది చేరారు. కాకతీయ యూనివర్సిటీలో 1,07,080 సీట్లు ఉండగా 33,289 మంది చేరారు. శాతవాహన యూనివర్సిటీలో 38,220 సీట్లు ఉండగా.. 14,022 మంది చేరారు. పాలమూరు యూనివర్సిటీలో 34,220 సీట్లు ఉంటే వాటిలో 10,638 మంది చేరారు. తెలంగాణ యూనివర్సిటీ 33,110 సీట్లు అందుబాటులో ఉంటే 9959 మంది చేరారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 26,660 సీట్లు ఉండగా వాటిలో 6589 మంది చేరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 1850 సీట్లు ఉండగా అందులో 1255 మంది చేరారు.

Telangana Today
Friday
July 25, 2025
HYDERABAD

# DOST special phase begins today

CITY BUREAU
Hyderabad

The Telangana Council of Higher Education and Commissionerate of Collegiate Education on Thursday released the DOST 2025 special phase counselling schedule, with registrations and web options open from July 25 to 31.

As per the schedule, certificate verification for candidates claiming degree admission under special category – PH, CAP, NCC, Sports or Extra Curricular Activities – is scheduled for July 31. Fresh candidates and students who earlier registered on DOST but could not get a seat are eligible for special phase admission. However, students who confirmed their seat with college confirmation OTP at respective colleges are not eligible.

Seats will be allotted on August 3 and students should self-report online between August 3 and 6. Students who self-report online should report at respective colleges between August 4 and 6.

Spot admissions in private aided and unaided degree colleges are scheduled for August 11 and 12. Both local and non-local students are eligible for spot admissions.

# State to grade private professional colleges

## They will be categorised into five — A+, A, B, C and D — grades based on various criteria

YUVRAJAKULA
Hyderabad

Private professional colleges in the State will soon be graded under a new system, which is set to be rolled out to standardise quality and bring accountability to higher education.

Under the proposed system, the colleges are likely to be categorised into five – A+, A, B, C and D – grades based on academic and infrastructure criteria. The grading system will be applicable to private professional colleges offering engineering, pharmacy, MBA, MCA, BEd, MEd, MTech, MPharmacy, BArch and MArchprogrammes. According to sources, the grading will be based on several parameters, including National Assessment and Accreditation Council grade, National Institutional Ranking Framework ranking, infrastructure, placements and faculty.

Sources say that based on the grading, the college's tuition fee will be determined accordingly. In addition, the government plans to link the grading system to the fee reimbursement disbursal. The government intends to prioritise and disburse fee reimbursement to colleges that are categorised under A+, A and B.

The government already owes nearly Rs 8,000 crore fee reimbursement arrears to the private colleges, including professional colleges. The colleges have recently joined hands and threatened an indefinite strike if the government fails to clear fee arrears. However, instead of clearing the tuition fee arrears, the government plans to grade colleges and link it to fee reimbursement.

To frame modalities for fee fixation in private professional colleges and their grading, the government will shortly constitute a 10-member committee, which is likely to be headed by Telangana Council of Higher Education Chairman Prof V Balakista Reddy.

The committee is likely to have Technical and Collegiate Education Commissioner A Sridevasena, TGCHE Secretary Prof Sriram Venkatesh, JNTU-Hyderabad Registrar K Venkateswara Rao, and officials drawn from Directorate of Town and Country Planning, Social Welfare department and a senior OU Engineering Department professor and other government officials besides subject experts as members.

As per sources, the panel will study the fee fixation methods followed in other States and develop guidelines for tuition fee fixation in the State. The order copy on the committee constitution has been referred to the Law department for vetting.

FRIDAY 25 JULY 2025 | THE HANS INDIA | HYDERABAD

# Spl phase, spot admission schedule announced for DOST 2025

HYDERABAD: The Telangana Council of Higher Education (TGCHE), in coordination with the Commissioner of Collegiate Education and Degree Online Services, Telangana (DOST), has announced the schedule for the DOST 2025-26 Special Phase and Spot admissions.

Prof. V. Balakista Reddy, Chairman of TGCHE and Convener- DOST, and A. Sai Devasena, Commissioner of Collegiate Education on Thursday have declared that the Special Phase registration and web options will be open from July 25-31, 2025. The verification of special category certificates, including PHC, CAP, NCC, Sports, and Extra-Curricular achievements, will be carried out from July 31 to August 1, 2025.

The publication of the Special Phase seat allotment list is scheduled for August 3, 2025. Candidates allotted seats in this phase must complete the self reporting from August 3 to 6 and report to the college's e colleges from August 4 to 6, 2025. Simultaneously, spot admission processes will be conducted to fill any remaining vacancies in the private unaided colleges from August 11 to 12, 2025.

The circular also outlines that only candidates who have registered for DOST but failed to secure a seat or those who did not exercise web options are eligible for the Special Phase and Spot Admission. The admissions process is open to all categories, but students admitted in the Spot phase will not be eligible for scholarships.